



క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 17 -06-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# లాభసాటి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి: సీఎం రేవంత్ రెడ్డి

- సంవత్సరంన్నర కాలంలో రైతుల సంక్షేమానికి 70 వేల కోట్ల వ్యయం
- నేటి నుండి 9 రోజుల వ్యవధిలో రైతుల ఖాతాలో రైతు భరోసా డబ్బులు జమ
- రైతులతో సీఎం రేవంత్ ముఖాముఖి కార్యక్రమానికి నేలకొండపల్లి రైతు వేదిక నుంచి హాజరైన జిల్లా కలెక్టర్

2లో



ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి )

లాభసాటి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం రైతులతో సీఎం రేవంత్ ముఖాముఖి కార్యక్రమానికి నేలకొండపల్లి రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి హాజరయ్యారు. ఆచార్య జయశంకర్



# భారత ప్రజలకు సేవ చేసే పార్టీ కాంగ్రెస్...!

- ఐక్యమత్యంగా గెలుపే ధ్యేయంగా పనిచేయాలి...!
- సోషల్ మీడియా ద్వారా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి...!
- నవాబ్ పేటలో జై బాపు..జై భీమ్..జై సంవిధాన్ ముఖ్య నాయకుల సమావేశం...!
- ముఖ్య అతిథిగా హాజరైన ఏఐసీసీ కార్యదర్శి,పార్టీ రాష్ట్ర కో ఇన్‌చార్జి పి.విశ్వనాథన్...!

# రైతన్నా నకిలీ విత్తనాలతో జర జాగ్రత్త

- రైతులకు శాపంగా మారుతున్న నకిలీ విత్తనాలు
- రైతులను నిండా ముంచుతున్న నకిలీ విత్తన మాఫియా

ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది. రైతులు తమ పొలాలను సిద్ధం చేసుకుంటూ, నాణ్యమైన విత్తనాల కోసం ఫెర్టిలైజర్ షాపులు, విత్తన విక్రయ కేంద్రాల చుట్టూలి తిరుగుతున్నారు. కానీ... రైతులు నమ్మి కొనుగోలు చేస్తున్న విత్తనాలన్నీ నాణ్యమైనవేనా ?

8లో



వ్యవసాయంలో విత్తనం పాత్ర అమూల్యమైనది. ఒక రైతు వ్యవసాయం లాభసాటిగా ఉండాలంటే, మొదటి మెట్టు నాణ్యమైన విత్తనం ఎంపికే. విత్తన నాణ్యత పైనే పంట దిగుబడి , నాణ్యత,, రైతు ఆదాయం అన్నీ ఆధారపడతాయి. కానీ ఇటీవల కాలంలో నకిలీ విత్తనాల మాఫియా వ్యవసాయాన్ని భూతంగా మింగేస్తోంది. కొందరు వ్యాపార లాభాల కోసం రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని నకిలీ విత్తనాలను విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు. ఇటీవల సూర్యాపేట, వరంగల్, షాద్ నగర్, ఆత్మకూర్ లలో వ్యవసాయ అధికారులు, పోలీసులు జరిపిన సోదాల్లో లక్షల విలువైన నకిలీ పత్తి విత్తనాలు దొరికాయి, ప్రతి సంవత్సర ఇలాంటి సంఘటనలు కోకొల్లలు గా జరుగుతున్నాయి ,ఎటువంటి ప్రమాణాలు లేకుండా సరఫరా లిఅవుతున్న ఈ విత్తనాలు నాటిన తర్వాత మొలకే రావడం లేదు... మొలక వచ్చినా సరైన దిగుబడి లిరావడం లేదు%% చివరికి రైతులకు దిగుబడి నష్టం, అప్పుల భారంతో పాటు మానసిక ఆందోళనతో చివరికి ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి చేరుకున్నాడు ప్రభుత్వాలు ఎన్ని చర్యలు తీసుకున్నా ఈ నకిలీ దందా యధాతథంగా కొనసాగుతూనే ఉంది

# లాభసాటి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి: సీఎం రేవంత్ రెడ్డి

వ్యవసాయ విశ్వ విద్యాలయం నుంచి సీఎం రేవంత్ రెడ్డి 1034 రైతు వేదికల్లో నూతనంగా రైతు నేస్తం కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు, సీఎస్ కె. రామకృష్ణా రావు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రైతుల ఆశీర్వాదం లేకపోతే ప్రజా ప్రతినిధిగా రాణించలేమని, గ్రామ వార్డు సభ్యుల నుంచి ముఖ్యమంత్రి వరకు ప్రతి ఒక్కరికి రైతు చల్లని చూపులు అవసరమని అన్నారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని విధ్వంసం చేసి మనకు అప్పగించారని, మనం అధికారంలో వచ్చే సమయానికి రైతుల ధాన్యం కొనలేని పరిస్థితి, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించని దుస్థితిలో రాష్ట్రం ఉండేదని, గత పాలకులు వరి వేస్తే ఉరి అనే స్థితి తీసుకొని వచ్చారని అన్నారు. నేడు ప్రజా ప్రభుత్వంలో చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నదని, సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. పేదలకు సన్న బియ్యం రేషన్ ద్వారా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గత పాలకుల హయాంలో పెండింగ్ పెట్టిన బకాయిలను మెల్ల మెల్లగా చెల్లిస్తున్నామని అన్నారు. ఒక్కొక్క వ్యవస్థను ప్రభుత్వం బాగు చేస్తుందని అన్నారు.లి9 రోజులలో రైతులకు 9 వేల కోట్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, 70 లక్షల 11 వేల 984 మంది రైతులకు డబ్బులు బదిలీ చేస్తామని అన్నారు. రైతుల చేతిలో డబ్బులు ఉంటే పెట్టుబడి కోసం అప్పు చేయాల్సిన దుస్థితి రాదని అన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, ధాన్యం కొనుగోలు, ఉచిత విద్యుత్తు, రైతు భీమా, పరిహారం, బోనస్ కలిపి మొత్తం 18 నెలల్లో లక్షా 1 వేయి 728 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు.

గత పాలకులు చేసిన రుణమాఫీ, మనం చేసిన రుణమాఫీపై గ్రామాలలో చర్చ పెట్టాలని అన్నారు. గతంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదని , మనం 8 వేలకు పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 48 గంటల్లో రైతులకు ఖాతాలో పంట డబ్బులు జమ అయ్యేలా చూశామని అన్నారు. దోపిడిదారులకు ధరణి చుట్టం ఐతే, భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారం చేస్తున్నామని అన్నారు. ప్రజల చావుల మీద అధికారం రావాలని ప్రతిపక్షాలు కుటిల ఆలోచనలు చేస్తున్నా యని అన్నారు. గతంలో ఎప్పుడైనా సీఎం ఫాం హౌస్ దాటి వచ్చారా అని అన్నారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం సాధించామని, గతంలో దళితుల నుంచి ఒక మంత్రి ఉంటే తమ ప్రభుత్వ హయాంలో స్పీకర్ తో కలిసి 5 దళిత సామాజిక వర్గ సభ్యులు ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఒక సంవత్సరంలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు అందించామని, సివిల్ సర్వీసెస్ చదువుకునే పిల్లలకు 2 లక్షల రూపాయల సహాయం అందించామని అన్నారు. రైతులకు అవసరమైన వ్యవసాయ పనిముట్లు సబ్సిడీతో అందించేందుకు చర్యలు తీసుకోవాలని, లాభసాటి వ్యవసాయం సాధన దిశగా కృషి చేయాలని అన్నారు. రైతులకు సాంకేతికత బదిలీ చేయాల్సిన అవసరం ఉందని, ఏఐ ద్వారా ఎక్కడ సమస్య ఉందో తెలిస్తే అక్కడే ఎరువులు చల్లితే మనకు ఖర్చు తప్పుతుందని, భూ సారం పెరుగుతుందని అన్నారు.దరైతులకు ఉచిత విద్యుత్ కోసం ప్రభుత్వం 17 వేల కోట్ల రూపాయల చెల్లించిందని, మనం సోలార్ కు మారితే ఈ డబ్బులు ఆదా చేసుకోవచ్చని, మహిళలకు నెలకు రెండు నుంచి మూడు వేల రూపాయల వరకు అదనంగా ఆదాయం కూడా లభిస్తుందని అన్నారు. సోలార్ పంప్ సెట్ వల్ల ప్రయోజనం, లాభసాటి పంటల సాగుపై సీనియర్ రైతులతో రైతు వేదిక లలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు జరపాలని అన్నారు. పంట మార్పిడి వ్యవస్థ తప్పనిసరిగా రావాలని, జొన్న రొట్టె తింటే మన ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రైతు పక్షపాతిగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గత పాలకులు సృష్టించిన ఆర్థిక విధ్వంసాన్ని సరిచేస్తూ ఇందిరమ్మ ప్రభుత్వం 21 వేల కోట్ల రుణ మాఫీ, 13 వేల 88 కోట్ల రైతు భరోసా, క్వింటాకు సన్న బియ్యం 500 బోనస్ క్రింద 1119 కోట్లు, రైతు భీమా క్రింద 2181 కోట్ల రూపాయలు, 200 కోట్లకు పైగా పంట నష్ట పరిహారం, 16 వేల 691 కోట్లతో ఉచిత విద్యుత్ సరఫరా, 11 వేల కోట్లతో సాగు నీటి ప్రాజెక్టుల కింద మొత్తం 70 వేల కోట్లు ఖర్చు చేశామని అన్నారు.రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు పూర్తి స్థాయిలో రైతు భరోసా డబ్బులను జమ చేసే కార్యక్రమం రైతుల సమక్షంలో నేడు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. 9 రోజుల వ్యవధిలో రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతాయని అన్నారు. రైతు కూలీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఒకటిన్నర సంవత్సర కాలంలో రైతు సంక్షేమానికి 70 వేల కోట్లు రూపాయలు ఖర్చు చేసిన ఏకైక ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ మాత్రమేనని అన్నారు. 10 నెలల కాలంలో 21 వేల కోట్ల రుణమాఫీ మన ప్రభుత్వం చేసిందని అన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన రైతు బంధు బకాయిలు 7 వేల 625 కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ చేశామని అన్నారు. దేశంలో అత్యధికంగా వరి పంట సాగు చేస్తున్నది తెలంగాణ రైతు అని అన్నారు. దేశం మొత్తం తెలంగాణ రాష్ట్ర పాలన కావాలని నేడు కోరుకుంటుందని అన్నారు. ఉచిత విద్యుత్తు, నీటి పారుదల ప్రాజెక్టు, రుణమాఫీ వంటి అనేక రైతు సంక్షేమ పథకాలకు కాంగ్రెస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్ అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వినూత్నంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. కృష్ణ, గోదావరి నదులలో రైతులకు అన్యాయం జరిగిందంటే కారణం గత పాలకులదని మంత్రి విమర్శించారు. సీఎస్ కె. రామకృష్ణా రావు మాట్లాడుతూ దేశంలో ప్రగతి శీల రైతులు ఉన్న రాష్ట్రం తెలంగాణ అని, మన రైతులు సంపన్నులు కావాలనే ఉద్దేశంతో తెలంగాణ రైజింగ్ 2047 లో భాగంగా రైతుల ఆదాయం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సాంకేతికతను వినియోగిస్తూ దాదాపు 6 లక్షల మంది రైతులు నేటి కార్యక్రమంలో పాల్గొంటున్నారని అన్నారు. నేలకొండపల్లి రైతు వేదిక నుంచి రైతు ఎం. రామకృష్ణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఇంటరాక్ట్ అయ్యారు. రైతు నేస్తం కార్యక్రమం లో జరిగిన 57 ఎపిసోడ్స్ మిస్ కాకుండా హాజరయ్యానని అన్నారు. వ్యవసాయ శాఖ అనుబంధ రంగాల శాస్త్రవేత్తల ద్వారా అందించే విజ్ఞానం రైతులకు చాలా ఉపయోగపడుతుందని అన్నారు. వ్యవసాయ విస్తరణ కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలో బాగుందని తమిళనాడు బృందం కూడా వచ్చి స్టడీ చేసి వెళ్ళిందని అన్నారు. ముఖ్యమంత్రి స్పందిస్తూ రాష్ట్రంలో ముఖ్యమైన రెవెన్యూ, ఆర్థిక, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు ఖమ్మం జిల్లాలో ఉన్నారని, రైతులు మంచి లాభసాటి పంటలు పండించాలని తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి రైతు భరోసా నిధులను రైతు ఖాతాలలో బదిలీ చేసే కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. వీడియో సమావేశం అనంతరం రైతు వేదికలో హాజరైన రైతులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రాష్ట్రంలో ఖమ్మం జిల్లా రైతులు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. సీఎం సూచనల మేరకు ప్రభుత్వం అందించే రైతు భరోసా పెట్టుబడి డబ్బులతో రైతులు అన్ని రకాల పంటలు సాగు చేయాలని అన్నారు. ఆదర్శ రైతులచే రైతు వేదికలలో వారి అనుభవాలు పంచుకునే విధంగా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామని అన్నారు.

# భారత ప్రజలకు సేవ చేసే పార్టీ కాంగ్రెస్...!

**క్రైమ్ మిర్రర్ / వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ కష్టపడి కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు కృషి చేయాలని ఏఐసీసీ కార్యదర్శి,పార్టీ రాష్ట్ర కో ఇన్‌చార్జి పి.విశ్వనాథన్ పిలుపునిచ్చారు.సోమవారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల కేంద్రంలోని లింగంపల్లి లక్ష్మారెడ్డి గార్డెన్ లో పార్టీ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య అధ్యక్షతన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏఐసీసీ కార్యదర్శి,పార్టీ రాష్ట్ర కో ఇన్‌చార్జి పి.విశ్వనాథన్,టీపిసిసి ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి జిల్లా అబ్జర్వర్స్ ధారా సింగ్ నాయక్,రాష్ట్ర డైరీ కార్పొరేషన్ చైర్మన్ జిల్లా పరిశీలకులు గుత్తా అమిత్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,టీయుఎఫ్ఐడీసీ చైర్మన్ చెల్లా నర్సింహారెడ్డి, చేవెళ్ల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్ హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఏఐసీసీ కార్యదర్శి,పార్టీ రాష్ట్ర కో ఇన్‌చార్జి పి.విశ్వనాథన్ మాట్లాడుతూ పార్టీ అధినేత రాహుల్‌గాంధీ తెలంగాణ రాష్ట్రంపై ప్రత్యేక దృష్టిసారించారన్నారు.ఆయన సూచన మేరకు రాష్ట్రంలో పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టామన్నారు.ప్రపంచంలో కాంగ్రెస్ పార్టీ ఒక్కటే ప్రజాస్వామ్యం, సౌమ్యవాదం కలిగిన పార్టీ చెప్పారు.కాంగ్రెస్ పార్టీ జైభీమ్, జైబాపు, జైసంవిధాన్ అనే నినాదంతో భారత రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలు చేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేస్తోందన్నారు.. పార్టీలో కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా ఉండాలని,బేదాభిప్రాయాలు విడనాడాలన్నారు. పార్టీని కిందిస్థాయి నుంచి నిర్మాణం చేసేందుకు సమావేశాలు, అభిప్రాయాల సేకరణ తీసుకుంటున్నామని చెప్పుకొచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కార్యకర్త ప్రజలకు సంక్షేమ ఫలాలను గురించి వివరిస్తూ సోషల్ మీడియాలో చేరవేయాలని అన్నారు.రాహుల్ గాంధీ 11 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేస్తూ పార్టీ కోసం కాకుండా అన్ని మతస్తుల ఆధారభిమానాలు పొందుతూ పాదయాత్ర నిర్వహించారని అన్నారు.బీజేపీ మతరాజకీయాలు చేస్తు రాజ్యాంగాన్ని అనుగదొక్కలని ప్రయత్నం చేస్తుంది.మన రాజ్యాంగాన్ని మనం కాపాడుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మంచి యువ నాయకుడు రేవంత్ రెడ్డి ప్రజాధరణ పొందిన నాయకుడని అన్నారు.రాబోయే రోజులు అతికీలకమైనవి స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లి పార్టీ కోసం ప్రజల కోసం పనిచేసే నాయకులను గెలిపించుకోవాలని అన్నారు.

పార్టీ కోసం 10సంవత్సరాలు కష్టపడి చేసినవారికి కాకుండా బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి వచ్చిన వారికి పదవులు ఇస్తున్నారని, కష్టపడ్డ కార్యకర్తలను పట్టించుకోవడం లేదని ఆరోపణలు చేశారు. జై బాపు.. జై భీమ్...జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమం అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్,బీ బ్లాక్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,నవాబ్ పేట మండల మహిళ అధ్యక్షులు ప్రభావతి,వర్కింగ్ ప్రెసిడెంట్స్ సామ వెంకట్ రెడ్డి,కొండల్ యాదవ్,కిసాన్ సెల్ అధ్యక్షులు గుండ శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర నాయకులు గణపురం ప్రసాద్,ఉపఅధ్యక్షులు శివ ప్రసాద్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్,బిసి సెల్ అధ్యక్షులు శ్రీధర్,సర్పంచులు రఫి,వడ్డే రాములు,మాజీ ఎంపీటీసీ ఏక్బాల్ నాయకులు సాయి కుమార్, రెడ్డి,మల్లయ్య,కిరణ్ కుమార్, యాదయ్య,యాదగిరి,వెంకట్, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# రజకులకు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి నెరవేర్చాలి? గోపి రజక



**జోగులాంబ గద్వాల, (క్రైమ్ మిర్రర్):** ఖతెలంగాణ అసెంబ్లీలో 2016 డిసెంబర్ 26న రజకుల సంక్షేమం తోపాటు ఎస్సీలో చేర్చాలని నాటి కోడంగల్ ఎమ్మెల్యే హెూదాలో మాట్లాడిన నేటి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానం చేసి రజకుల చిరకాల వాంఛను నెరవేర్చాలని గోపి రజక కోరారు. జోగులాంబ గద్వాల జిల్లా శాంతి నగర్ లో సోమవారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు సి.వెంకటేష్ , మండల అధ్యక్షులు బందెన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక హాజరై మాట్లాడుతూ 18 రాష్ట్రాలలో రజక కులస్తులు ఎస్సీ రిజర్వేషన్ అనుభవిస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుంటే మిగతా 11 రాష్ట్రాల్లో అందుకు భిన్నంగా ఉండటం చాలా బాధాకరమని అన్నారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ దేశవ్యాప్తంగా ఒకే రిజర్వేషన్ ఉండాలన్నా ఉద్దేశంతో 56/1984 ఆర్డినెన్సును జారీ చేసిన 11 రాష్ట్రాలకు అవగాహన లేక, ఆర్డినెన్సు తెలియక చేరలేకపోయిన రాష్ట్రాలను తక్షణమే ఎస్సీ జాబితాలో చేర్చే అంశంపై లోక్ సభలో బిల్లును ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 78 సం.లుగా రజక కులస్తులు ఉద్యమాలు చేస్తున్న పట్టించుకోకుండా ఎలాంటి ఉద్యమాలు లేకుండానే అగ్రకులాలకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కేంద్రం తీసుకురావడం విడ్డూరంగా ఉందన్నారు. ఇందిరమ్మ బాటలో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానం చేసి ఆమె కలలను సాకారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజగోపాల్, మండల ప్రధాన కార్యదర్శి శేఖర్, ఉపాధ్యక్షులు రామారావు, ప్రచార కార్యదర్శి రాఘవేంద్ర, మాజీ అధ్యక్షులు మద్దిలేటి,తిప్పన్న,వెంకట్రాములు, రామకృష్ణ,నర్సిములు ,బీమన్న,దేవన్న, శ్రీను , వెంకటేష్, రాంబాబు, మల్లేష్,బాల్ రాజ్,జయన్న, దస్తగిరి,పరుశురాములు,ముని, రాజన్న, లక్ష్మణ్, భీముడు గోపాల్ తదితరులు పాల్గొన్నారు

# గుడ్ విల్ విజిట్ వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు.



**కోదాడ : జూన్ 16 ( క్రైమ్ మిర్రర్ ):** ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ గుడ్ విల్ విజిట్ వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్స్ కోదాడ వారి ఆధ్వర్యంలో భాగంగా హుజూర్నగర్ రోడ్ సూర్య ల్యాబ్ ఎదురుగా ఉన్నటువంటి కె సి గుప్తా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం క్లబ్ కోశాధికారి శ్రీకాకుళపు బ్రహ్మానందం సహాయంతో ఐఎన్ పి రామకృష్ణ సమక్షంలో అజాద్ నగర్ ప్రైమరీ ఎం.ఆర్.సి స్కూల్ కు వాటర్ ట్యాంక్ ను బహుకరించారు. అనంతరం స్కూల్ లో ఉన్న పేద విద్యార్థులకు క్లబ్ ఉపాధ్యక్షులు మట్టపల్లి శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆర్థిక సహాయం చేశారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ కార్యాలయం ఎదుట ఉచిత షుగర్ పరీక్షల క్యాంపును ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే శనగల రాధాకృష్ణ ఆశ్రమం లో మనోవికులాంగులకు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ అధ్యక్షులు స్వామి పుల్లయ్య, కార్యదర్శి తోట రమేష్ బాబు, కోశాధికారి శ్రీకాకుళ బ్రహ్మానందం, ఉపాధ్యక్షుడు మట్టపల్లి శ్రీనివాసరావు, క్లబ్ సభ్యులు బొడ్ల మదన్, మోహన్, ఎం. లింగయ్య, ఎస్. నర్సింహారావు, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ వి. వెంకట గురుమూర్తి, ఐపీసీ లు చల్ల విజయ్ శేఖర్, వంగవీటి లోకేష్, జెడ్ సి. వంగవీటి లోకేష్, ఆర్ సి. బెలిదె భరత్, ఆర్ ఎస్ బి. సైదారావు, డిపిఓ. బండారు శ్రీనివాస్ రావు, డిస్టిక్ ఇన్చార్జ్ చల్లా లక్ష్మీ నర్సయ్య,రాయపూడి వెంకటనారాయణ తదితరులు సభ్యులు పెద్దలు పాల్గొన్నారు.

# ప్రైవేటు విద్యాసంస్థలకు కొమ్ముకస్తున్న మండల విద్యాధికరిపై చర్యలు తీసుకోవాలి

**ట్రినిటీ పాఠశాల లో స్టేషనరీ వ్యాపారాన్ని అరికట్టాలి**

**ట్రినిటీ గుర్తింపును రద్దు చేయాలి**

**మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్,తిగుళ్ళ శ్రీనివాస్**



**యాదాద్రి వనగిరి, (క్రైమ్ మిర్రర్):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండలం కమిటీ ఆధ్వర్యంలో ట్రినిటీ పాఠశాలలలో అక్రమంగా పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు యూనిఫామ్ స్టేషనరీ ఐటమ్స్ అమ్ముతున్నారు విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్ తిగుళ్ళ శ్రీనివాస్ అన్నారు ... సోమవారం రోజున ట్రినిటి ప్రవేటు విద్యా సంస్థ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రవేట్ విద్యాసంస్థలు అక్రమంగా లు అమ్ముతూ లక్షల రూపాయలు విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల నుంచి దోచుకుంటున్నారు తరచుగా అంతేకాకుండా 15000 నుంచి 35000 వరకు పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ పేరుతో వారి యొక్క కళాశాల పాఠశాల పేర్లు ముద్రించి అమ్ముతున్నారు. ఇలా తరచుగా జరుగుతున్నటువంటి పాఠశాల కళాశాలల పైన ఎటువంటి విద్యాశాఖ అధికారులు కానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ ఇప్పటివరకు జోక్యం చేసుకోకుండా నిద్రిస్తున్నారు. మండలంలో ఉన్నటువంటి ఎంఈఓ ప్రైవేట్ స్కూళ్లకు కొమ్ము కాస్తూ స్టేషనరీ వ్యాపారని నడుపుతున్న గాని నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తున్నారు మండలంలో ఉన్నటువంటి విద్యాధికారిని తక్షణమే సస్పెండ్ చేయాలి స్టేషనరీ వ్యాపారం నరికట్టాలి చేయని యెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి కార్యాలయం జిల్లా విద్యాధికారి కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి సాతిరి మనోజ్ మండల ఉపాధ్యక్షుడు దోనూరు శ్రావణ్ ,బండారి విక్రమ్,మండల కమిటీ సభ్యులు,మణికంఠ,సందీప్ ,జయంత్ ,రాము, మహేష్,శ్రావణ్ ,తదితరులు పాల్గొన్నారు...



# హస్తకళల కేంద్రాన్ని సందర్శించిన ట్రైనీ ఐఏఎస్ లు

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** భారతీయ ప్రాచీన హస్తకళలు అద్భుత మనీ ట్రైనీ ఐఏఎస్ అధికారులు అన్నారు. చౌటుప్పల్ మండలం, దండు మల్కాపురం టెక్స్ టైల్ పార్కులోని మినీ క్రాఫ్ట్ హస్తకళల కేంద్రాన్ని ఐదు రాష్ట్రాలకు చెందిన సౌరబ్ శర్మ, సలోని చాబ్రా, హర్ష చౌదరి, కర్లాన్ చిగ్తి యాన్వి, కొయ్యడా ప్రణయ్ కుమార్ లు సందర్శించారు. భారతీయ ప్రాచీన హస్తకళలైనా బ్లాక్ ప్రింటింగ్, స్క్రీన్ ప్రింటింగ్ బాతిక్ ప్రింటింగ్, టై అండ్ డై పద్ధతిలో నూలు వస్త్రాలను తయారు చేసే పద్ధతిని పరిశీలించారు. తెలంగాణ క్యాడర్ కు కేటాయించిన 2024 ట్రైనీ ఐఏఎస్ ల బృందం హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణలో తెలంగాణ దర్శన్ లో భాగంగా క్షేత్రస్థాయి పర్యటనలో ఇక్కడికి వచ్చారు. పర్యావరణానికి హాని కలగకుండా నూలుతో తయారైన వస్త్రాలపై, ప్రకృతి నుంచి సేకరించిన రంగులతో తయారైన వస్త్రాలు ధరించడం వల్ల ప్రజల ఆరోగ్యానికి సైతం మేలు జరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. ప్రాచీన భారతీయ హస్తకళలకు పూర్వవైభవం తీసుకురావాలనే సంకల్పంతో టెక్స్ టైల్ పార్కులో మిమి క్రాఫ్ట్ పేరుతో హస్తకళల కేంద్రాన్ని ప్రారంభించామని, మరికొందరికి ఉపాధి కల్పిస్తున్నామని ఈ కేంద్రం వ్యవస్థాపకుడు ఫ్యాషన్ డిజైనర్ కే కృష్ణమూర్తి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నిర్వాహకురాలు పుష్పలత, మర్రి చెన్నారెడ్డి మానవ వరుల అభివృద్ధి సంస్థ నోడల్ అధికారి డాక్టర్ పెద్దబోయిన శ్రీనివాస్, చేనేత జోలి శాఖ సహాయ సంచాలకుడు శ్రీనివాస్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాణాల రామ్ రెడ్డి, మల్కాపురం పంచాయతీ కార్యదర్శి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలలో వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం రాయితీ

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లాలోని వివిధ మండలాలలో ఉన్న ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలలో చదువుతున్న స్థానిక వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ఫీజు లో 50 శాతం రాయితీ ఇవ్వాలని జిల్లా విద్యాశాఖ అధికారి కె సత్యనారాయణ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. టియూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా యూనియన్ పక్షాన డీఈఓ ను కోరిన వెంటనే జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ ఇవ్వాలని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు ఉత్తర్వులను అమలు చేయడం కోసం మండల విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం పట్ల యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రభ చౌటుప్పల్ డివిజన్ స్టాఫ్ రిపోర్టర్ దోనూరు రాంరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆదేశాలు జారీ చేసిన జిల్లా విద్యాధికారి సత్యనారాయణ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలలలో పాఠ్యపుస్తకాల అమ్మకాలను, ఇష్టానుసారంగా వసూలు చేస్తున్న ఫీజుల ను అరికట్టాలని, ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా అమలు చేయాలని, పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన పాఠశాలలపై కఠినచర్యలు తీసుకోవాలని దోనూరు రాంరెడ్డి కోరారు.




## జర్నలిస్ట్ రామకృష్ణను పరామర్శించిన తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా

**యాదగిరిగుట్ట క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:**సీనియర్ పాత్రికేయులు,టి యు డబ్ల్యూజె హెచ్ 143 జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిఆర్ఓ దుడుకు రామకృష్ణ ఇటీవల బైక్ పై వెళ్లే క్రమంలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకొని వెంటనే సోమవారం రోజున వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా.అనంతరం వారు మాట్లాడుతూ ఆయన త్వరగా కోలుకోవాలని భగవంతుని కోరుకున్నారు.

## తుర్క కాశ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**గడ్డం వివేక్ కుమార్ కు వినతి పత్రం అందజేసిన ఎస్కే బడేసాబ్**

**సంస్థాన్ నారాయణపూర్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర తుర్క కాశ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం వారి క్యాంపు కార్యాలయం సోమాజిగూడలో కార్మిక శాఖ మంత్రి వర్యులు గడ్డం వివేక్ కుమార్ కు తెలంగాణ తుర్క కాశ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే బడేసాబ్ మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. గడిచిన 10 ఏళ్ల బిఆర్ఎస్ పరిపాలనలో తుర్క కాశ కార్మిక సోదరులకు పట్టించుకునే పాపాన పోలేదు అని ఇప్పుడు ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం లో తుర్క కాశ కార్మికుల సమస్యలను నెరవేర్చాలని అదేవిధంగా ప్రజా పాలన భాగంగా నాలుగు సంక్షేమ పథకాలు. కార్మిక బంధు 10 లక్షల రూపాయలు 45 సంవత్సరాలు నిండిన ప్రతీ కార్మికునికి కార్మిక పెన్షన్ ఇవ్వాలని రాయి కొట్టే కార్మికునికి ప్రమాదవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగినచో అట్టి మెడికల్ ఖర్చులు ప్రభుత్వమే భరించాలని వారి కుటుంబానికి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ ఇండ్లు తురక కాశ కార్మికులకు అధికంగా ఇవ్వాలని కోరారు, రేషన్ కార్డులు, వంటి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలని వినతి పత్రంలో కోరడం జరిగింది. అనంతరం మంత్రి గడ్డం వివేక్ కుమార్ సానుకూలంగా స్పందించి తుర్క కాశ సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి తగిన పరిష్కారం చూపుతానని భరోసా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుర్కకాశ నల్గొండ జిల్లా అధ్యక్షులు ఎస్.కె అబ్దుల్ రహీం తదితరులు పాల్గొన్నారు.



# రైతు వేదికలో ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమానికి భారీ స్పందన

**- రైతులకు తీపి కబురు చెప్పిన ప్రభుత్వం**

**- రైతుల అకౌంట్లోకి రైతు భరోసా నిధులు**




**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండలంలోని వివిధ గ్రామాలతో పాటు మండల కేంద్రంలో రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రుల సందేశం కార్యక్రమానికి మండలంలో మంచి స్పందన లభించింది తాసిల్దార్ ఎస్ హరికృష్ణ లింగాల భిక్షం ఆర్ఐ అనసూర్య హజ్ కమిటీ మెంబర్ షర్ఫుద్దీన్ మోత్కూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గూడెపు కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలూరు రామ్ రెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ కొమురయ్య ఉప్పలయ్య ఏఈఓ క్రాంతి ఆకాంక్ష తోపాటు రైతులు పాల్గొని వీక్షించారు వెల్మజాల రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం అమలు చేస్తున్న పథకాలు సాగు దిగుబడి తదితర వాటి సంబంధించిన రైతు నేస్తం కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి రైతులతో ప్రత్యక్ష ప్రసారం నిర్వహించారు. రైతులతో మాట్లాడుతూ రైతు భరోసా, పంట రుణమాఫీ ఆయిల్ ఫామ్ సాగు ప్రోత్సాహం ధాన్యం కొనుగోలు తదితర వాటికి సంబంధించి విషయాలను సీఎం నేరుగా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీఓ ఎంఎ సలీం, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ దేవేందర్ గ్రామ సెక్రెటరీ లు దయాకర్ రెడ్డి, రమేష్, ఏవోలు రాంసింగ్, స్వేత, రైతులు సంగి బాలకృష్ణ, అనంతారం మాజీ సర్పంచ్ రాజారత్నం,మంద రాములు,పురుషోత్తం, జయమ్మ,మాధవి,అర్చన, పాల్గొన్నారు

# అంతర్జాతీయ యోగా దినోత్సవం లో భాగంగా ఎస్ అండ్ పిసి కార్యాలయంలో యోగాసనాలు



**మందమర్రి టౌన్ జూన్ 16 క్రైమ్ మిర్రర్:** అంతర్జాతీయ యోగా దినోత్సవం లో భాగంగా సింగరేణిలోని ఎస్ అండ్ పి సి కార్యాలయంలో యోగా డే కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని సోమవారం ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ఎన్ రవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా జూన్ 16 నుండి జూన్ 21 వరకు రోజు ఉదయం సెక్యూరిటీ సిబ్బందికి యోగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అందరు కూడా ప్రతి రోజూ ఒక గంట సమయాన్ని కేటాయించి యోగ చేసినట్లయితే మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం వల్ల మీ మానసిక స్థితి తక్షణమే మెరుగుపడుతుందానారు. ఎందుకంటే ఇది మీ శరీరానికి ఉత్తేజకరమైన శక్తిని ఇస్తుందని రక్తపోటు తగ్గిస్తుందని అన్నారు.రోజూ యోగా చేయడం వల్ల శరీరంలో రక్త ప్రసరణ మెరుగుపడుతుందని ఇది శరీరంలో ఆక్సిజన్ ప్రసరణను సాధ్యం చేస్తుందని దీని వలన శరీరం ప్రశాంతంగా ఉన్నప్పుడు రక్తపోటు గణనీయంగా తగ్గుతుందని మీ ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. ప్రస్తుత కాలంలో ఆరోగ్యంగా ఉంటేనే ఇమ్యూనిటీ పెరగడంతోపాటు ఇన్ఫెక్షన్స్ కూడా రాకుండా ఆరోగ్యంగా ఉంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో క్లర్క్ మద్దెల శంకర్, జూనియర్ ఇన్స్పెక్టర్ బట్టారి చంద్రమౌళి, జమేదార్ రాజయ్య, ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ సంజీవ్, పరేడ్ ఇన్స్పెక్టర్ బిక్షపతి,సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ జెండా పండుగ



**యాదాద్రి భువనగిరి, క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ తాళ్ళసింగారం గ్రామంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్ర శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈద కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ హాజరై మాట్లాడుతూ జూలై 7వ తేదీన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా పండుగ ఘనంగా నిర్వహించి సంబరాలు చేసుకోవాలని అన్నారు . అనంతరం ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ శాఖ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఎమ్మార్పీఎస్ తాళ్ళసింగారం గ్రామ శాఖ అధ్యక్షునిగా దొనకొండ కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులుగా సుక్క నరసింహ,ప్రధాన కార్యదర్శి దొనకొండ అనిల్, సహాయ కార్యదర్శి దొనకొండ మధు, కోశాధికారి ఊదరి సురేష్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దొనకొండ కృష్ణ, ఊదరి నరసింహ, సుక్క కృష్ణ, అంబేద్కర్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు దొనకొండ సురేష్, దొనకొండ కృష్ణ, ఊదరి మారయ్య, యాదయ్య, సంజీవ, దొనకొండ అనిల్, సుక్క విగ్నేష్, శంకరులు పాల్గొన్నారు..

## ఆర్థిక సహాయం అందజేత

**పారిజాత- నరసింహ గౌడ్**



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన మంకాల మల్లయ్య (గ్రామపంచాయతీ అటెండర్) దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది వేముల వీరేశం తెలిపిన ప్రకారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత- నరసింహ గౌడ్ 5000 ఆర్థిక సాయం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి తాజా మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఏనుగు సుధాకర్ రెడ్డి దేశబోయిన మల్లేష్ మేడబోయిన సత్తయ్య మంకాల లింగయ్య చింతకింది వెంకటేష్ దేశ బోయినసత్తయ్య మేడి రాజు వట్టిపెల్లి మల్లేష్ గోలి నరేష్ రజక దేశబోయిన మురళి తాటికొండ బుచ్చమయ్య నందిపాటి యాదయ్య వెన్నపూసల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు



# జర్నలిస్టుల వాహనాలకు ప్రెస్ స్టిక్కర్లు ఇవ్వండి

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి వనపర్తి :** వర్కింగ్ జర్నలిస్టుల వాహనాలకు గుర్తింపుగా ప్రెస్ స్టిక్కర్లు ఇవ్వాలని ప్రెస్ కమిటీ సభ్యులు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ను కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ను కలిసిన ప్రెస్ కమిటీ సభ్యులు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు ప్రెస్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.... విధినిర్వహణలో జర్నలిస్టులకు పోలీసులు విధిస్తున్న ఫైన్ లతో సతమతమవుతున్నారని తెలిపారు. పత్రికా సమావేశాలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యక్రమాల కవరేజ్ చేయడానికి హడావిడిగా వెళుతున్న సందర్భాల్లో విధుల్లో ఉన్న పోలీసులు జర్నలిస్టుల వాహనాలకు ఫైన్ లు వేస్తున్నారని అన్నారు. ఈ సమస్య నుంచి జర్నలిస్టులకు ఉపశమనం కల్పించాలని, అందుకోసం పోలీస్ శాఖ నుంచి ప్రత్యేకంగా రూపొందించిన జర్నలిస్టు ప్రెస్ స్టిక్కర్లను అందించి ఫైన్ ల నుంచి విముక్తి కల్పించాలని కోరారు. స్పందించిన జిల్లా ఎస్పీ త్వరలోనే జర్నలిస్టు ల వాహనాల కోసం ప్రత్యేకంగా ప్రెస్ స్టిక్కర్లు తయారుచేసి అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ కమిటీ సభ్యులు బోలేమోని రమేష్, బొడ్డుపల్లి లక్ష్మణ్, యాదిరెడ్డి, కుమార్, శేఖర్ యాదవ్, శ్రీనాథ్, పురుషోత్తం, ప్రవీణ్, గోపాలకృష్ణ, తిరుపతి, గట్టు శేఖర్, ముంత రవి, ఫోటో జర్నలిస్ట్ అంజి తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు...!

**చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య...!**

**క్రైమ్ మిర్రర్ / వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** భూసమస్యల పరిష్కారానికి ఈ రెవిన్యూ సదస్సుల చట్టం అద్భుతమైన అస్త్రం అవుతుందన్నారు.చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య.నవాబ్ పేట్ మండలం చిట్టిగిద్ద గ్రామంలో సోమవారం నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొన్నారు.భూభారతి రెవెన్యూ సదస్సు సందర్శించి.. నిర్వహణ తీరును పరిశీలించారు .రైతులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.భూ సమస్యలపై ఎవరూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగొద్దన్న ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామాల్లోనే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని.. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. భూ సమస్యలపై అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి.. భూ భారతి చట్టంతో పరిష్కార మార్గం చూపాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్,తహసీల్దార్ బుచ్చయ్య, డిప్యూటీ తహసీల్దార్ శ్రీలత,ఏఎంసీ డైరెక్టర్స్ ఖదీర్, నర్సింహా రెడ్డి,రాజశేఖర్ రెడ్డి, వెంకటేశం,ఆర్ఐ రంజితరెడ్డి, రాజు,జూనియర్ అసిస్టెంట్స్ గ్రామస్తులు, పాల్గొన్నారు.



# ప్రగతి నగర్ 1 సంక్షేమ సంఘం ఎన్నికలలో 55 ఓట్ల మెజారిటీతో మాచర్ల విష్ణు ఘనవిజయం





**బస్తీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా**

**ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపిన మాచర్ల విష్ణు, రఘు గౌడ్, శంకర్ రావు**

**కూకట్ పల్లి, జూన్ 16 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజక వర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలో గల ప్రగతి నగర్ 1 సంక్షేమ సంఘం ఎన్నికలు ఆక్స్ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ లో సోమవారం ఉత్కంఠ భరితంగా జరిగాయి. సంక్షేమ సంఘం ఎన్నికలలో అధ్యక్ష పదవికి మాచర్ల విష్ణు, మండల సువర్ణ, కవిత లు పోటీ చేశారు. బస్తీలో మొత్తం 161 పోలయ్యాయి. మాచర్ల విష్ణుకు 95 ఓట్లు, కవితకు 40 ఓట్లు, మండల సువర్ణకు 26 ఓట్లు పడ్డాయి. మాచర్ల విష్ణు కవితపై 55 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. అనంతరం మాచర్ల విష్ణు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రగతి నగర్ 1లోగల ఇంటి యజమానులు నన్ను నమ్మి ఓటు వేసినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రగతి నగర్ ను అభివృద్ధి పథంలో నడిపించేందుకు తన శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు.నన్ను గెలిపించిన ఇంటి యజమానులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. బస్తీలో ఏ చిన్న సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి అట్టి సమస్యను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఎల్లప్పుడూ ప్రజలతో మమేకమై ఉంటూ బస్తీ సమస్యలు తెలుసుకుంటానని అన్నారు. అనంతరం కోశాధికారిగా రొక్కం శంకర్ రావు, ప్రధాన కార్యదర్శిగా లద్ది పీర్ల రఘు గౌడ్ లను నియమించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ కమిటీ చైర్మన్ ఎల్ దిలీప్ గౌడ్, ఎలక్షన్ కమిటీ సభ్యులు బిక్షపతి, పవన్ కుమార్, నాగేందర్, వీరేశం, శ్రీరాములు, వెంకటేష్, శ్రీనివాస్, వాణి, అనిత, బ్రహ్మం, బాలరాజు, కాలనీ ఇంటి యజమాను తదితరులు పాల్గొన్నారు.



# సేవా ఫౌండేషన్ ధర్నా ఆర్డీవోకి ఇచ్చిన ఫిర్యాదుతో శంకర్పల్లి ఫతేపూర్ బ్రిడ్జిపై తారు రోడ్డు..

**ప్రయాణికుల హర్షం.... అసంపూర్తిగా ఉన్న తీగల వాగు బ్రిడ్జి నుండి ఫతేపూర్ బ్రిడ్జి వరకు ఉన్న గుంతలను వెంటనే పూడ్చాలి లేకుంటే నిరాహార దీక్ష**

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** గత రెండు నెలలుగా శంకర్పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్ సభ్యులు ధర్నా, వీడియో, ఆర్ డి ఓ కి ఇచ్చిన ఫిర్యాదు వల్ల స్పందించిన అధికారులు ఎట్టకేలకు బ్రిడ్జిపై ఏర్పడిన గుంతలను పూడ్చడమే గాక వాటిపై తారు రోడ్డు వేయడంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా శంకర్పల్లి నుండి ఫతేపూర్ బ్రిడ్జి వరకు గల ప్రధాన రోడ్డుపై ఏర్పడిన గుంతలను ఇంకా పూడ్చలేదు. ఈ రోడ్డు దుస్థితి వల్ల ఇద్దరు వ్యక్తులు చనిపోయిన విషయం అందరికీ తెలిసిందే. గమనించదగ్గ విషయం ఏమంటే ఈ గుంతలను కూడా పూడ్చి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించకుంటే ఆర్డీవోకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు స్థానిక మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద సేవా ఫౌండేషన్ సభ్యులు నిరాహార దీక్ష చేస్తారని నరేష్ కుమార్ హెచ్చరించారు. ప్రణకుల సౌకర్యార్థం ధర్నా చేసిన సేవా ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ వేనేంద్ర చారి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు మహేందర్ రెడ్డి, కరాటే రవీందర్ యాదవ్, జన్వాడ రాజు, బసవరాజు, మేకన్ గడ్డ రాజు, గంగాధర్, ధాస్తగిరి తదితరులను ప్రజలు అభినందించారు.

# ప్రతీ నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు



**రామడుగు, (క్రైమ్ మిర్రర్):** రామడుగు మండలం కేంద్రంలో సోమవారం రోజున ఇందిరమ్మ ఇళ్ల నిర్మా ణానికి భూమిపూజ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల, మాట్లాడుతూ మండల అధికారులు గ్రామాల్లో ప్రతీ ఇంటికి తిరిగి ఎలాంటి రాజకీయ ప్రలోభాలు లేకుండా సరైన లబ్ధిదారులకు మా త్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ఎక్కడ కూడా అవకతవకలు జరగకుండా చూసుకోవాలన్నారు. లబ్ధిదారులు సైతం ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఇళ్లు నిర్మించుకో వాలన్నారు. అంతకుముందు మండల నాయ కులు రామడుగు, ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరివేని తిరుమల తిరుపతి ముదిరాజ్, రామడుగు కార్యదర్శి శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ కర్ణ శీను, జెట్టిపల్లి వీరయ్య మూల రమేష్,రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్ పాల్గొన్నారు.



# విద్యార్థులపై భారం మోపొద్దు -పాస్ ధర తగ్గించండి

**ఎస్ఎఫ్ఐ కూకట్‌పల్లి మండల కమిటీ విద్యార్థుల బస్సు ఛార్జీల పెంపును వ్యతిరేకిస్తూ నిరసన**

**బాలానగర్, జూన్ 16 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) విద్యార్థుల బస్సు పాస్ ఛార్జీలను భారీగా పెంచిన విషయంపై ఎస్ఎఫ్ఐ కూకట్‌పల్లి మండల కమిటీ తీవ్రంగా నిరసన వ్యక్తం చేసింది. ఈ పెంపు విద్యార్థులపై మరింత ఆర్థిక భారం మోపేలా చేస్తుందని పేర్కొంటూ స్థానికంగా డిపో ఎదుట నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మెడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కార్తీక్ మాట్లాడుతూ, ప్రస్తుతం సగటు విద్యార్థి నెలకు రూ.600 వరకు బస్సు పాస్ కోసం ఖర్చు చేస్తుండగా, ఇది పేద, మధ్య తరగతి విద్యార్థులకు తీవ్రంగా భారంగా మారిందని అన్నారు. ప్రభుత్వమే ఉచిత బస్సుల పథకం పేరిట ఆర్థిక భారం ఏర్పరిచి, ఇప్పుడు ఆ లోటును విద్యార్థులపై మోపడం అన్యాయమని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రయాణ హక్కు ను పరిరక్షించాల్సిన ప్రభుత్వమే ఇప్పుడు ఖర్చును పెంచడం సరికాదన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల బస్సు పాస్ ధరను రూ.150గా తగ్గించాలని ఎస్ఎఫ్ఐ గట్టి డిమాండ్ చేస్తోంది. టీఎస్ఆర్టీసీ నష్టాలను భరించాల్సింది ప్రభుత్వం విద్యార్థులు కాదని, విద్యార్థులకు తక్కువ ధరలకే సబ్సిడీ పాస్‌లు





అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థుల సమస్యల కోసం నిరంతరం పోరాడుతుందని, విద్యార్థుల ప్రయాణం అర్థవంతంగా ఉండాలంటే సరసమైన బస్సు ఛార్జీలు అత్యవసరమని స్పష్టం చేశారు. ఈ ర్యాలీకి మండల అధ్యక్షుడు సుబ్బు నేతృత్వం వహించగా, జిల్లా ఉపాధ్యక్షుడు భగత్, జిల్లా కమిటీ సభ్యులు శివ, వసు, ఉదయి, మల్లేశ్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# పురాతన దేవాలయాలను అభివృద్ధి చేసుకుందాం

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

**కూకట్ పల్లి, జూన్ 16 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం ఐడియల్ రంగాధముని చెరువు రోడ్ లో ఉన్న (పాప గుడి) శ్రీ పాప నాశేశ్వరా దేవాలయం లో జరిగిన శ్రీ రుద్ర చండి హోమం కార్యక్రమానికి ఆలయ కమిటి ఆహ్వానం మేరకు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిధిగా పాల్గొని పాప నాశ్వశ్వర స్వామి కి రుద్రాభిషేకం చేసి, పార్వతి దేవి అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ శ్రీ పాప నాశేశ్వరా దేవాలయం అతి పురాతనమైన ఆలయం, పురాతన ఆలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని అన్నారు. ఆలయాలు ప్రతి ఒక్కరిలో భక్తి భావాన్నిపెంపొందిస్తాయి అన్నారు. ఈ కార్యక్రమం లో ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగి రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు,



డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, మొయినుద్దీన్, మహిళా డివిజన్ అధ్యక్షురాళ్లు జోజమ్మ, భారతమ్మ, సుంకన్న, సప్పిడి భాస్కర్, ఆలయ కమిటి సభ్యులు సప్పిడి దర్శన్, విశ్వనాధ్, వినోద్, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగకు సన్మాన సన్నాహం..

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** జూన్ 19న హైదరాబాదులో వికలాంగుల ఆధ్వర్యంలో, పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు సన్మాన సభ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా వ్యాప్తంగా, అన్ని గ్రామాల నుండి వికలాంగులు పెద్ద ఎత్తున తరలిరావాలని, విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ అనుబంధం సంఘాల ద్వారా, నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో, నాగోల్ లో జరిగే సన్మాన సభను విజయవంతం చేయాలని, అధ్యక్షులు మేతరి రాములు పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో కార్యదర్శి దశరథ, కోశాధికారి అంజి, ఉద్యోగ సంఘం అధ్యక్షులు ముద్దం నరసింహ గౌడ్, మెంబర్లు లింగయ్య, శ్రీను, సత్తయ్య తుప్పరి, సత్యం, నేనావత్ నరేష్, తదితరులు పాల్గొన్నారు..






# ఇంట్లోని చెత్తను ఆటో రిక్షా కార్మికులకు అందించాలి

**బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర**

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజలు తమ ఇంట్లోని చెత్తను ప్రతి రోజు ఇంటి వద్దకు వచ్చే చెత్త సేకరణ కార్మికులకు అందించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర సూచించారు. కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళికలో భాగంగా సోమవారం కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్‌లోని వికర్ సెక్షన్ కాలనీలో తడి, పొడి, హానికర చెత్తపై కాలనీ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం అండర్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జి.వెంకట్‌రెడ్డి, శానిటరీ జవాన్లు శ్రీధర్, సుభాష్, రాము, సిబ్బంది పాల్గొన్నారు.



# రూరల్ సీఐ సుధాకర్ ను కలిసిన ఎమ్మార్పీఎస్ నేత సతీష్...!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** జగిత్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతన బాధ్యతలు స్వీకరించిన సీఐ సుధాకర్ ను ఎమ్మార్పీఎస్ నేతలు నక్క సతీష్ మాదిగ,బొల్లె అనిల్ మాదిగ, జగిత్యాల నియోజకవర్గ కో ఇంచార్జి పొడేటి సునీల్ లు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ రూరల్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో సమస్యల గురించి వివరించారు.సీఐ సుధాకర్ సానుకూలంగా స్పందించి త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# ఎంపీ మల్లురవిని మర్యాదపూర్వకంగా కలిసిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్



**కూకట్ పల్లి, జూన్ 16 (క్రైమ్ మిర్రర్) :** టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సోమవారం ఎంపీ (రాజ్యసభ సభ్యుడు) మల్లు రవిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షుడిగా తన నియామకంలో మద్దతును ప్రకటించినందుకు రవికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రమేష్ ను ఆయన అభినందించారు. పార్టీలో మరింత ఉన్నత స్థానానికి ఎదిగేందుకు నియోజకవర్గ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం వారికి అందుబాటులో ఉండాలని సూచించారు.

# జగదీశ్వర్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన గొట్టిముక్కల వెంకటేశ్వరరావు

**కూకట్ పల్లి, జూన్ 16 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గా నియమితులైన శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ ను ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి పండ్ల బొకే ఇచ్చి, శాలువాతో సత్కరించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.





# ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

**పాప నాశేశ్వర దేవాలయం లో జరిగిన శ్రీ రుద్ర చండి హెూమంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి రమేష్**

**కూకట్ పల్లి, జూన్ 16 (క్రైమ్ మిర్రర్) :** ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వైస్ ప్రెసిడెంట్, కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. సోమవారం ఐ డి యల్ రంగాధముని చెరువు రోడ్ లో ఉన్న (పాప గుడి) శ్రీ పాప నాశేశ్వరా దేవాలయం లో జరిగిన శ్రీ రుద్ర చండి హెూమం కార్యక్రమానికి ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వైస్ ప్రెసిడెంట్, కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని పాప నాశ్వశ్వర స్వామి కి రుద్రాభిషేకం చేసి పార్వతి దేవి అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏఎంసీ చైర్మన్ పుష్పా రెడ్డి, తూము సంతోష్, ఎండీ మొయిజ్, సతీష్ గౌడ్, సప్పిడి భాస్కర్, ఎండీ చున్ను పాషా, సుంకన్న, మొయినుద్దీన్, తూము కొండల్, తూము సచిన్, జోజమ్మ, భారతమ్మ, ఆలయ కమిటి సభ్యులు సప్పిడి దర్శన్, విశ్వనాథ్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ

**వాజేడు, జూన్ 16, (క్రైమ్ మిర్రర్ న్యూస్):** బడిబాట కార్యక్రమంలో భాగంగా ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసి(ఎఫ్ఎల్ఎన్), లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం(ఎల్ఐపి) డే సందర్భంగా వాజేడు నాగారం ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులకు సోమవారం ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్ లను మండల విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి తేజవత్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులకు చదవడం, రాయడం, కూడికలు, తీసివేతల వంటివి అందరు విద్యార్థులకు వచ్చేలా తీర్చిదిద్దాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వాజేడు నాగారం ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చింత మనోజ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.




# రైతులను మోసం చేస్తూ నకిలీ విత్తనాలను విక్రయించే వారిపై ఉక్కు పాదం మోపాలి.



**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 16 :** జిల్లా ఎస్పీ కార్యాలయలోని కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్ధాలు, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు.ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. వర్షాకాలంలో అధిక వర్షాలు సంభవించినపుడు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసే విధంగా ముందస్తుగానే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.

ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి మరియు జిల్లాలోని ఇన్స్పెక్టర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రజక నాయి,బ్రాహ్మణుల విద్యుత్ బకాయిలు చెల్లించాలి

**17 న జరిగే ఇందిరాపార్కు ధర్నా ను విజయవంతం చేయండి**

**రాష్ట్ర అధ్యక్షులు ప్రసాదం విష్ణు,ప్రధాన కార్యదర్శి చెన్నారం మల్లేష్**

**సంస్థాన్ నారాయణపూర్, (క్రైమ్ మిర్రర్):** రజక నాయి బ్రాహ్మణుల విద్యుత్ బకాయిలు చెల్లించాలని రాష్ట్ర అధ్యక్షులు ప్రసాదం విష్ణు, కార్యదర్శి చెన్నారం మల్లేష్ అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో నాయి బ్రాహ్మణుల బకాయిలు విడుదల చేయాలని ఈనెల 17వ తేదీన చలో ఇందిరాపార్క్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గోడపత్రిక కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 1,12,586 మంది రజక నాయి బ్రాహ్మణుల జీవో నెంబర్ రెండు ప్రకారం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని గత ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. వాటికి సంబంధించిన 200 కోట్ల రూపాయలు ప్రస్తుతం విద్యుత్ విడుదల చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సికిలమెట్ల ప్రభాకర్, మండల కోశాధికారి సికిలమెట్ల శ్రీనివాస్, సంఘ నాయకులు శ్రవణ్,రాములు, సురేష్,మహేష్,హేమెందర్ పాల్గొన్నారు






# కాఫెడ్ సంస్థ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలపై అవగాహన

**వాజేడు, జూన్ 16, (క్రైమ్ మిర్రర్ న్యూస్):** ములుగు జిల్లా వాజేడు మండలంలోగల బొల్లారం గ్రామంలోని ప్రజలకు కాఫెడ్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో గ్రామస్తులతో సోమవారం సమావేశాన్ని ఏర్పాటు చేసి మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బొల్లారం గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంబాబు పాల్గొని మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని, మత్తు పదార్థాలు(డ్రగ్స్) అంటే హానికరమైన రసాయన పదార్థాలని, వాటిని వినియోగిస్తే వ్యసనానికి దారి తీస్తుందని, శారీరక, మానసిక ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని, ముఖ్యంగా "డ్రగ్స్" అనే పదం చట్ట విరుద్ధమని, ఉత్పత్తి చేయడం, అమ్మడం నేరమని, డ్రగ్స్ కొన్నిసార్లు మరణానికి కూడా దారితీయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కాఫెడ్ స్వచ్ఛంద సేవా సంస్థ వాజేడు మండల కోఆర్డినేటర్ గొంది కామేష్, వెంకటాపురం మండల కోఆర్డినేటర్ గొంది హనుమంత్, యానిమేటర్ లు కీసరి ప్రసాద్, సిహెచ్ రామదేవి, సిహెచ్ భాస్కర్, ఉష, యువతీ, యువకులు, గ్రామ పెద్దలు, తదితరులు ఉన్నారు.



## రోడ్లపై చెత్త పేరుకుపోకుండా చూసుకోవాలి

**గండిపేట్(క్రైం మిర్రర్):** రోడ్లపై పేరుకుపోతున్న చెత్తను శుభ్రం చేస్తూ, రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న మట్టి కుప్పలను తొలగించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలో జీహెచ్ఎంసీ సిబ్బంది మాన్‌సూన్ స్పెషల్ డ్రైవ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వ్యర్థ పదార్థాలు, మట్టి కుప్పలు ఉండకుండా, ప్రతి రోడ్డు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ముఖ్యంగా మురుగునీరు రోడ్లపై పారకుండా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని కాలనీలు క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉండేలా చూసుకోవాలని సూచించారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌ను ఆదర్శవంతమైన డివిజన్‌గా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంహెచ్‌వో రజనీకాంత్, నర్సింహ్మారెడ్డి, శేఖర్, డివిజన్ అధ్యక్షులు పాండుయాదవ్, అడికె జనార్ధన్, జోగి రవి, రావుల భాస్కర్, బి.నర్సింహ్మ, సంతోష్ గౌడ్, మహేందర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, ఎన్ను శంకర్‌రెడ్డి, కిరణ్, శంకర్, మజార్, సి.హెచ్.ప్రభుదాస్, రమేష్, రాజు, స్వామి, వెంకట్‌రెడ్డి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియాలో యోగ శిక్షణ.

**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 16 :** జూన్ 21 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ప్రభుత్వము మరియు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వ ఆదేశాల మేరకు కోల్ ఇండియా అనుబంధ బొగ్గు సంస్థల నందు ఈ నెల 14 నుండి 20 నిర్వహించే యోగా బూట్ క్యాంపుల నిర్వహణ లో భాగముగా సోమవారం నాడు కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయంలో నిర్వహించిన యోగా శిక్షణ కు ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా ఎస్ ఓ టు జిఎం జి.వి కోటి రెడ్డి హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా వలన మనసు శరీరం ప్రశాంతంగా ఉంటుందని ప్రతి ఒక్కరు యోగాను చేస్తూ వారి ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ వీ మల్లికార్జునరావు ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, డిజిఎం(పర్సనల్) గామలపాటి వెంకట మోహన్ రావు, డివై పిఎం గోవర్ధన హరీష్, సీనియర్ పిఓలు మజ్జి.మురళి, మొహమ్మద్ మాథీన్ హుస్సైన్, ఐటీ మేనేజర్ కె శేషశ్రీ, అధికారులు టి. సత్యనారాయణ, బి తౌర్య, బి మాధవ్ ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.



# రైతన్నా నకిలీ విత్తనాలతో జర జాగ్రత్త నకిలీ విత్తనం అంటే ఏమిటి?

**అనంతపూర్, (క్రైమ్ మిర్రర్):** నకిలీ విత్తనం అనగా నిజమైన రకం కాని విత్తనం, లేదా ఉద్దేశించిన విత్తన రకానికి సరిపోలని విత్తనం, లేదా ధ్రువీకరణ పొందని విత్తనం. ఇవి సాధారణంగా ప్రభుత్వంలో గుర్తించిన విత్తన ధ్రువీకరణ సంస్థల ధ్రువీకరణ లేకుండా ఉత్పత్తి చేయబడతాయి.



**నకిలీ విత్తనాలను గుర్తించడం ఎలా?**

నకిలీ విత్తనాలను రెండు రకాలుగా గుర్తించవచ్చు ఒకటి పంట వేయకముందు రెండోది పంట వేసిన తర్వాత. ఒకవేళ పంట వేయకముందు రైతు నకిలీ విత్తనాలను గుర్తించి అవగాహన కలిగి ఉన్నట్లయితే ఆర్థికంగా నష్టపోకుండా ఉండవచ్చు. అదేవిధంగా పంట వేసిన తర్వాత గుర్తిస్తే ఆర్థికంగా అధికంగా నష్టపోవాల్సి ఉంటుంది. కాబట్టి రైతులు విత్తనం వేసే ముందే ఈ విత్తనాలు నకిలీవా లేదా నిజమైన విత్తనాల అని తేడాలు గుర్తించి పరీక్షించుకొని విత్తనం నాటు కోవాలి.

**విత్తనం వేయక ముందు నకిలీ విత్తనాలు గుర్తించడం ఎలా?**

**రైతులకి మార్గదర్శక సూచనలు**

వ్యవసాయ ఉత్పత్తిలో విత్తనాల పాత్ర ఎంతో కీలకం. కానీ మార్కెట్లో నకిలీ విత్తనాల చలామణి రైతుల నమ్మకాన్ని నాశనం చేస్తోంది. ఈ నేపథ్యంలో ప్రతి రైతు తన భూమిలో విత్తనం వేయక ముందు కొన్ని ముఖ్యమైన అంశాలను పరిశీలించడం అవసరం.

అనుమతులు కలిగిన డీలర్ల నుంచే విత్తనాలు కొనండి

ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందిన లేదా లైసెన్స్ కలిగిన డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి. అక్రమ వ్యాపారులకు దూరంగా ఉండాలి.

**ధృవీకరించబడిన కంపెనీల విత్తనాలకే మొగ్గు చూపండి**

విత్తన ధృవీకరణ సంస్థల నుండి లైసెన్సు పొందిన కంపెనీల విత్తనాలనే కొనాలి. ప్యాకెట్‌పై "హాలోగ్రామ్" ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించాలి.

**తక్కువ ధర -అధిక నష్టం!**

మొత్తం పెట్టుబడి ఆదా చేస్తుందని తక్కువ ధరలో అమ్మే మూటలపై మోసపోవద్దు. సాధారణంగా నకిలీ విత్తనాలు చాలా తక్కువ ధరకే అమ్ముతారు. విత్తనాలు కొనుగోలు చేసిన వెంటనే రసీదు తీసుకోవాలి. సమస్య ఏర్పడితే ఇది న్యాయంగా నిదర్శనంగా ఉపయోగపడుతుంది.

**ప్యాకెట్ వెనక ట్యాగ్ లేదా స్టిక్కర్‌ను చూసి గుర్తించండి**

ప్రైవేట్ కంపెనీల విత్తన సంచుల వెనుక భాగంలో ఉండే "పచ్చ రంగు ట్యాగ్" ( ట్రూత్ ఫుల్ లేబుల్డ్ ) లేదా "నీలి ట్యాగ్" (సర్టిఫైడ్ సీడ్) ఆధారంగా విత్తనాన్ని గుర్తించండి. మిరప, ప్రతి విత్తనాలపై ముఖ్యంగా పచ్చ ట్యాగ్ ఉండేలా చూస్తారు.

**ట్యాగ్‌పై లైసెన్స్, లాట్ నెంబర్, క్యూ ర్ కోడ్ వుంటేనే నమ్మకం**

విత్తన ట్యాగ్ పై కంపెనీ లైసెన్స్ నెంబర్, లాట్ నెంబర్, క్యూ ర్ కోడ్, ప్యాకింగ్ తేదీ మరియు చెల్లుబాటు గల తేదీలు ముద్రించబడి ఉండాలి. ఇవి లేనివాటిని కొనొద్దు.

**మొలక శాతం, జన్యు శాతం వంటి ప్రమాణాలు తప్పక చూడాలి**

ప్రతి విత్తన సంచిలో మొలక శాతం 80% కంటే ఎక్కువ, జన్యు శాతం 98% కంటే ఎక్కువ, ఇతర పదార్థాలు 2% కన్నా తక్కువగా ఉండాలి. ప్యాకెట్‌పై ఇవి ముద్రించి ఉండాలి.

**బీటీ విత్తనాల గుర్తింపు %-% జి ఈ ఏ సి నంబర్ తప్పనిసరి**

ప్రతి విత్తనాల విషయంలో జి ఈ ఏ సి (జెనెటిక్ ఇంజనీరింగ్ అప్రైసల్ కమిటీ) ద్వారా మంజూరైన నంబర్ ఉన్న విత్తనాలకే మొగ్గు చూపాలి. ఇది బీటీ విత్తనం అని గుర్తించేందుకు ప్రధాన ఆధారం. ఈ సూచనలు పాటిస్తే రైతులు నకిలీ విత్తనాల వలలో పడకుండా, నమ్మకమైన విత్తనాలతో మంచి దిగుబడులు సాధించవచ్చు. ఎప్పుడూ మోసపోతే ముద్రాపత్రాలద్వారా న్యాయపరంగా ఫిర్యాదు చేయడాన్ని కూడా రైతులు మర్చిపోకూడదు.

# భారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్న ఘనత ప్రధాని నరేంద్రమోదీదే

**గండిపేట్(క్రైం మిర్రర్):** భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ సారథ్యంలో దేశం అన్ని రంగాల్లో దూసుకుపోతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలో సోమవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రగతి కాలనీ, బందావన్ కాలనీతో పాటు పలు పాఠశాలల ప్రాంగణాలు, అదే విధంగా బస్తీ రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటారు. వికాసిత్ భారత అమత కాలం సేవ సుపరిపాలన పేదల సంక్షేమానికి 11 సంవత్సరాల ప్రధాని మోదీ నాయకత్వంలో బీజేపీ కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన అద్భుతమైన పథకాల సందర్భంగా డివిజన్ అధ్యక్షులు గోదా పాండుయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 సంవత్సరాల భారత దేశం అన్ని రంగాల్లో ముందుకెళ్లిందన్నారు. ప్రపంచంలోనే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మన దేశం ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వంలో ఎదిగిందన్నారు. 11 సంవత్సరాలలో దేశం అన్ని రంగాల్లో దూసుకుపోతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి లబ్ధిచేకూరేలా చూస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడికె జనార్ధన్, జోగి రవి, రావుల భాస్కర్, బి.నర్సింహ్మ, సంతోష్ గౌడ్, మహేందర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, ఎన్ను శంకర్‌రెడ్డి, కిరణ్, శంకర్, మజార్, సి.హెచ్.ప్రభుదాస్, రమేష్ రెడ్డి, రాజు, స్వామి, వెంకట్‌రెడ్డి, రామారావు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.





## మర్రిగూడలో రైతు నేస్తం కార్యక్రమం.

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా, రాష్ట్ర వ్యాప్తంగా 1031 రైతు వేదికల నందు, ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం ఆడిటోరియం నుండి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ నేపథ్యంలో మర్రిగూడ రైతు వేదిక నందు రైతు వేదిక కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. రైతులు ప్రత్యక్షంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నేరుగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారిగా తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్, మాల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్, మర్రిగూడ వ్యవసాయ విస్తరణ అధికారి విజయ్ కుమార్, స్థానికులు పగడాల లింగయ్య, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు..

## తెలంగాణకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుంది



**గండిపేట్(క్రైం మిర్రర్):** తెలంగాణకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకళ్ల నరేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం 13వ వార్డులోని పోచమ్మ దేవాలయాన్ని ఆయన సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఆషాడమాసం బోనాల ఉత్సవాల నేపథ్యంలో దేవాలయంలో జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. అనంతరం దేవాలయానికి రంగులు వేయించేందుకు పెయింటర్ బ్రహ్మయ్యకు రెండు లక్షల రూపాయల చెక్కును ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ కాలనీ అధ్యక్షులు ఎం.రాఘవరెడ్డి, బి.రవికాంత్‌రెడ్డి, డి.శివకుమార్, బి.రాములు పాల్గొన్నారు.

## విద్యానగర్ ఫేస్-2 కాలనీ వాసుల సమస్యలు పరిష్కరిస్తాం

**గండిపేట్(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విద్యానగర్ కాలనీలో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపిస్తామని కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మాజీ కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో 1వ డివిజన్ విద్యానగర్ ఫేస్%-%2 కాలనీ వాసులు వాసులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్నిఅందజేశారు. ఆయన మాట్లాడుతూ కాలనీని ఆదర్శవంతంగా అభివృద్ధి చేసేందుకు తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తానన్నారు. ఎమ్మెల్యేతో పాటు కార్పొరేషన్ అధికారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారాలు చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

# అతిపెద్ద లగ్జరీ క్లబ్‌హౌస్ క్లబ్ ఒడిస్సీని ఆవిష్కరించిన జాతీయ బ్యాడ్మింటన్ కోచ్ పులెల్ల గోపీచంద్ రాజపుష్ప ప్రాపర్టీస్

**ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో సంపూర్ణ సామాజిక జీవన దిశగా రాజపుష్ప దార్శనికతకు మరింత బలం**

**గండిపేట్(క్రైం మిర్రర్):** దక్షిణ భారతదేశంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్‌లలో ఒకటైన రాజపుష్ప ప్రాపర్టీస్ నార్సింగిలోని రాజపుష్ప ప్రావిన్షియాలో అతిపెద్ద లగ్జరీ క్లబ్‌హౌస్ క్లబ్ ఒడిస్సీని ఘనంగా ప్రారంభించారు. నివాసితుల కోసం ఆరోగ్య, ఫిట్‌నెస్, విశ్రాంతి, సాంస్కృతిక అనుభవాల అసాధరణ సమ్మేళనాన్ని అందిస్తూ ప్రావిన్సియా సామాజిక, జీవనశైలి కేంద్రంగా మారనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పద్మభూషణ్ అవార్డు గ్రహిత, జాతీయ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్, రాజపుష్ప ప్రాపర్టీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.శ్రీనివాస్‌రెడ్డిలు హాజరైయ్యారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, ఔటర్‌రింగ్ రోడ్డుకి కొన్ని నిమిషాల దూరంలో వ్యూహాత్మకంగా ఉన్న రాజపుష్ప ప్రావిన్షియా 23.75 ఎకరాల విస్తీర్ణంలో 3498 ప్రీమియం అపార్ట్‌మెంట్లతో కూడిన మాస్టర్%-%ప్లాన్డ్ కమ్యూనిటీ. మొదటి దశ(1908 యూనిట్లు) 95 తం అమ్ముడైపోగా, రెండవ దశ( 1590 యూనిట్లు) రాబోయే 6%-%9 నెలల్లో అప్పగించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ ప్రాజెక్ట్ హైదరాబాద్ లగ్జరీ రియల్ ఎస్టేట్ రంగంలో ఇప్పటికే ఒక కీలక మైలురాయిని సాధించిందన్నారు. ఈ సందర్భంగా రాజపుష్ప ప్రాపర్టీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ క్లబ్ ఒడిస్సీతో మేము సంప్రదాయ రియల్ ఎస్టేట్‌కు మించి ఒక శక్తివంతమైన జీవనశైలి వ్యవస్థను సృష్టించామన్నారు. ఇది కేవలం ఇళ్లను నిర్మించడమే కాకుండా ఆరోగ్య, అనుబంధాలు, రోజు వారీ ఆనందాన్ని పెంపొందించే అభివృద్ధి చెందుతున్న కమ్యూనిటీలను నిర్మించాలనే మా నిబద్ధతను



ప్రతిభింబిస్తుందన్నారు. ప్రావిన్షియా అనేది భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే, ప్రీమియం జీవనం పట్ల మా విజన్%-% ఇది ఇప్పుడు నిజమైంది అన్నారు. పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ కమ్యూనిటీ అభివృద్ధి పట్ల ఇంత ముందు చూపు ఉండడం స్ఫూర్తినిస్తుందన్నారు. క్లబ్ ఒడిస్సీ వంటి సౌకర్యాలు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను అందించడమే కాకుండా చురుకైన, ఆరోగ్యకరమైన జీవనశైలిని కూడా ప్రొత్సహిస్తాయన్నారు. నివాస జీవితం ఎలా అభివృద్ధి చెందాలో రాజపుష్ప ఒక మార్గదర్శకాన్ని ఏర్పరచిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఈ నెల 19వ తేదీన క్రీడా పాఠశాలలో అడ్మిషన్ల కోసం ఎంపిక

**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ మండల క్రీడా పాఠశాలలో అడ్మిషన్ల కోసం ఎంపిక ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి శంకర్‌రాథోడ్, జోనల్ కార్యదర్శి కె.గంగ్యానాయక్‌లు తెలిపారు. ఈ నెల 19వ తేదీన శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నామన్నారు. వంద మీటర్ల రన్నింగ్, 800 మీటర్ల రన్నింగ్, వర్టికల్ జంప్, స్టాండింగ్ జంప్, షటిల్, మెడిసిన్ బాల్ పుట్, ప్లెక్సిబుల్ టెస్ట్, ఎత్తు, బరువు తొమ్మిది క్రీడాంశాలపై ఎంపిక నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు 9 సంవత్సరాలలోపు ఉండాలన్నారు. ఆధార్, కులం సర్టిఫికెట్, బోనోఫైడ్, ప్రొగ్రెస్ కార్డు, ఉండాలన్నారు. బాలురకు 20 సీట్లు, బాలికలకు 20 సీట్లు ఉన్నాయన్నారు. ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే ఈ మండల ఎంపికలకు అర్హులన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ క్రీడా పాఠశాల ఎంపికను సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## అశ్రునయనాల మధ్య గోపి నాయక్ అంత్యక్రియలు.

**కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల.**

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** నూన్సావత్ గోపి నాయక్ మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని, మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని రాజపేట తండా గ్రామానికి చెందిన గోపి నాయక్, ఆదివారం మరణించిన విషయం తెలుసుకొని గాంధీ ఆసుపత్రికి ఆయన చేరుకొని, గోపినాయక్ భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి దైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రామన్న, మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగన్, లపంగి నర్సింహ, బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్, యువ నాయకులు, సామాజిక సేవా కార్యకర్త వల్లంల సంతోష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్) :** నూతనకల్ మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాలలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా ప్రీస్కూల్ పిల్లలకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజులత మాట్లాడుతూ అంగన్వాడీ లో ఆహ్లాదకరంగా ఆటపాటలతో చక్కని విద్యను అందించే అంగన్వాడీ కేంద్రాలలో 3 నుండి 5 సం “ లోపు పిల్లలకు చేర్పించాలని కోరారు. చిన్నారులకు విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తాం అని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సరిత రహిమ రఫియా నాగలక్ష్మి రజిత తదితరులు పాల్గొన్నారు.

